## గిరిజన యూనివర్శిటీతో పాటు రిజర్వేషన్లు అమలు చేయాలి


ఆదివాసి గిరిజన మహాసభలో మాట్లాడుతున్న భీమాసాహెబ్

**హుస్నాబాద్, సెప్టెంబరు 20,ప్రభాత వార్త :** తెలంగాణ రాష్ట్రంలో పెంచిన పదిన్నర శాతం గిరిజన రిజర్వే షన్లను రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌లో తక్షణమే చేర్చాలని కేంద్రప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం ఉపాధ్యక్షులు భీమాసాహెబ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు తమిళనాడులోని నమక్కల్ జిల్లాకేంద్రంలో ఆదివాసి అధికార రాష్ట్రీయమంచ్ ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయస్థాయి గిరి జన మహాసభలకు భీమాసాహెబ్ హాజరై ప్రసంగించారు. మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న గిరిజనులపై హింసను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## బాధిత కుటుంబాలకు మంత్రి హరీష్‌రావు పరామర్శ

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** సిద్దిపేట పట్టణంలో, సిద్దిపేట రూరల్ మండలంలో మంత్రి హరీష్‌రావు పర్యటించి బుధవారం పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. చిన్నగుం డవెల్లిలో గ్రామ ఎంపిటిసి, మాజీ ఎంపిపి, సీనియర్ నాయకురాలు మెరుపుల సరస్వతి అకాల మృతి పట్ల మంత్రి హరీష్‌రావు బాధిత కుటుంబీకులను పరామరి ్శంచి ఓదార్చారు. చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిద్దిపేట పట్టణంలో దోభీగల్లిలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాద ంలో మృతి చెందిన ఇందూరు కళాశాల విద్యార్థిని కుటుంబాన్ని మంత్రి పరామర్శించారు. ఆయన బీఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్‌గౌడ్, మణిదీప్‌రెడ్డి, రామన్న, నటరాజ్ ఉన్నారు.


బాధిత కుటుంబీకులను పరామర్శిస్తున్న మంత్రి హరీష్‌రావు


గాంధారిపల్లిలో పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

## అభివృద్ధిలో అగ్రగామి తెలంగాణ

### ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**పాపన్నపేట, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** భారత దేశం తెలంగాణలో కొనసాగుతున్న అభివృద్ధి వైపు చూస్తోందని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఆలోచన లేకుండా పాలించాయని విరుచుకుపడ్డారు. ఇబ్బందులు ఎదురైన రైతులకు రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకే దక్కుతుందన్నారు. దళిత బంధు గ్రామాల వారిగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మిషన్ భగీరథ ద్వార తాగునీరు, వ్యవసాయానికి ఉచిత కరెంటు, ప్రజల సౌలభ్యం కొరకు కొత్త పంచాయితీ ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. గతంలో సాగు నీరు కోసం ఘనపూర్ ఆనకట్ట కింద వేలాది ఎకరాల రైతులు పాట్లు పడాల్సి వచ్చేదని, సింగూరు నీరు హైద్రాబాద్ వాసులకు తాగునీటి కోసం కాకుండా రైతులకు సాగు నీరు అందేలా చర్యలు తీసుకున్నారని కొనియాడారు. రైతు భీమా పథకం దేశానికే ఆదర్శమన్నారు. కాంగ్రెస్ చేస్తున్న హామీలు అమలయ్యేలా లేవని అనుమానం వ్యక్తం చేశారు. గత పాలకులు మెదక్ అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి కోసం ఏం చేశారని ఆమె ప్రశ్నించారు. ఏడుపాలయ ఆలయ కమిటి చైర్మన్ బాలగౌడ్, ఎంఎసి చైర్మన్ వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు కుమ్మరి జగన్, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు గడిల శ్రీనివాస్‌రెడ్డి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## రూ.4.5 కోట్ల నిధుల మంజూరు పట్ల హర్షం

### ఎంపిపి పాండుగౌడ్


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి పాండుగౌడ్

**మర్కుక్, సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త):** ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి, రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు సహకారంతో గ్రామాల్లో నూతన అభివృద్ధి పనుల కోసం రూ.3.73 కోట్లు, పెండింగ్‌లో ఉన్న గడా నిధులు రూ.69 లక్షల నిధులు మంజూరైనట్లు ఎంపిపి పాండుగౌడ్, జెడ్పిటిసి మంగమ్మ రాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డిలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండలకేంద్రం మర్కుక్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలోని 10 గ్రామాలలో డ్రైనేజీ, పలు కమ్యూనిటీ భవనాల నిర్మాణం కోసం రూ.3.73 కోట్ల నిధులు మంజూరు కాగా 7 గ్రామాల్లో పెండింగ్ పనులకు గానూ గడా నిధుల నుండి రూ.69 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. నర్సన్నపేట గ్రామంలో డ్రైనేజీ నిర్మాణానికి రూ.30 లక్షలు, గణేష్‌పల్లిలో బిసి కమ్యూనిటీ హాల్, ముదిరాజ్ భవనం, డ్రైనేజీ నిర్మాణానికి రూ.65 లక్షలు, ఎర్రవల్లిలో కమ్యూనిటీహాల్ నిర్మాణానికి రూ.25 లక్షలు, కర్కపట్లలో బిసి కమ్యూనిటీహాల్, డ్రైనేజీ నిర్మాణానికి రూ.35 లక్షలు, కాశిరెడ్డిపల్లి గ్రామంలో మున్నూరుకాపు భవనం, డ్రైనేజీ నిర్మాణానికి రూ.35 లక్షలు, పాములపర్తిలో గౌడ సంఘం భవనం, డ్రైనేజీ నిర్మాణానికి రూ.55 లక్షలు, ఇప్పలగూడెంలో డ్రైనేజీ నిర్మాణానికి రూ.30 లక్షలు, పాతూరులో ముదిరాజ్ భవనం, డ్రైనేజీ నిర్మాణానికి రూ.33 లక్షలు, భవానందపూర్ గ్రామంలో డ్రైనేజీ నిర్మాణానికి రూ.30 లక్షలు, వర్ధరాజ్‌పూర్‌లో డ్రైనేజీ నిర్మాణానికి రూ.35 లక్షలు మంజూరైనట్లు వారు తెలిపారు. అలాగే గతంలో పనులు ప్రారంభించి పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయడానికై రూ.69 లక్షలు మంజూరు కాగా దామరకుంటలో మహిళా సమాఖ్య భవనానికి రూ.2.50 లక్షలు, కర్కపట్లలో గ్రామపంచాయతీ భవనానికి రూ.20 లక్షలు, పాములపర్తిలో గ్రామపంచాయతీ భవనానికి రూ.15 లక్షలు, శివారువెంకటాపూర్ గ్రామపంచాయతీ భవనానికి రూ.15 లక్షలు, పాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.10 లక్షలు, అంగడికిష్టాపూర్ గ్రామపంచాయతీ భవనానికి రూ.4 లక్షలు, ఇప్పలగూడెం గ్రామపంచాయతీ భవనానికి రూ.2.50 లక్షల నిధులు వచ్చినట్లు వారు పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, ఎంపిటిసిలు ధనలక్ష్మి, బాల్‌లక్ష్మి, సర్పంచ్‌లు నర్సిం లు, అశోక్, భాగ్యలక్ష్మి, గాయత్రి, మంజుల, ప్రసన్నలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి

### సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అత్తు

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** రాష్ట్రంలో పాలన సాగిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎ ం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. జిల్లా కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో అమలు చేసిన పథకాలే తప్ప కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వాలు పేదలకు ఒరగబెట్టిందేమిలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాం గ్రెస్ అగ్రనాయకురాలు సోనియగాంధీ 6 గ్యారెంటి పథకాలను లక్షలాది మంది సాక్షిగా ప్రకటించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పుకోదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియగాంధీ ఎల్లప్పుడు ఈ ప్రాంత ప్రజల మేలు కోరుకుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్యారెంటి స్కీమ్‌లను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. సిద్దిపేటలో అభివృద్ధి పేరిట నిధులన్ని పక్కదారి పడుతున్నాయని అరోపించారు. సమావేశంలో పార్టీ నాయకులు గ్యాదరి మధు, గయాజుద్దీన్, రాశాద్, సలీం, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గృహలక్ష్మి దరఖాస్తులన్నీ ఆన్‌లైన్ చేయాలి

## కలెక్టర్ అధికారులకు సూచన

**మెదక్ అర్బన్, సెప్టెంబర్20 ప్రభాతవార్త:** గృహలక్ష్మి కోసం వచ్చిన దరఖాస్తులన్నీ ఆన్‌లైన్ చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ రాజర్షిషా సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జరిగిన జిల్లా అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గృహలక్ష్మి లబ్ధిదారుల వెరిఫికేషన్‌లో పంచాయితీ కార్యదర్శులను భాగస్వాములుగా చేయాలన్నారు. జిల్లాలోని ఆయా గ్రామాల్లో వచ్చిన దరఖాస్తులన్నీ ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులతో కలిసి విరిఫికేషన్ చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. లబ్ధిదారులకు ప్రత్యేక అకౌంట్లు తెరిపించాలన్నారు. గృహలక్ష్మి మంజూరు ఉత్తర్వులను నియోజకవ్గం వారిగా సిద్ధం చేయాలన్నారు. మంజూరు ఉత్తర్వులు అందించిన వెంటనే ఇంటి నిర్మాణాలను వివిధ దశల్లో సంబంధిత అధికారులు జియో ట్యాగింగ్ చేసి లబ్ధిదారులకు బిల్లులు అందజేయాలన్నారు.

**వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేయాలి**

జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ, గ్రామ పంచాయితీలు, మండల కేంద్రాల్లో వినాయక నిమజ్జనానికి అన్ని రకాల ఏర్పాట్లు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో చేపట్టాలన్నారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కలెక్టర్ విద్యుత్, నీటి పారుదల,


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా

పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులను ఆదేశించారు.

**దశాబ్ధి సంపద వనాల ఏర్పాటు పనులు పూర్తి చేయాలి**

జిల్లాలోని నిటిపారుదల శాఖ పరిధిలో గల భూముల్లో గ్రామ పంచాయితీకి అదనంగా ఆదాయాన్ని అందించే విధంగా ఉపాధి హామీ పథకం ద్వారా పండ్లు, కలపను ఇచ్చే మొక్కలను నాటడం జరుగుతుందని, వీటిలో భాగంగా జిల్లాలో 70 బ్లాకుల్లో 167 ఎకరాలను గుర్తించి 51, 279 మొక్కలను నాటుటకు అంచనాలు రూపొందించి నేటి వరకు 44,495 మొక్కలను నాటడం జరిగిందని కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. సందప వనాలకు సంబంధించిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అడవుల్లో ఏర్పాటు చేసిన హరిత వనాలకు కూడా రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఓటరు జాబితా సవరణలో భాగంగా వచ్చిన ఫారం-7 కు సంబంధించిన వ్యక్తుల మరణీ ధృవీకరణ పత్రాలతో పాటు ఆ వివరాలు గ్రామ పంచాయతీల్లో, మున్సిపాలిటీల్లో జనన, మరణ రిజిష్టర్లలో నమోదు చేయాలని, జనన పత్రంలోని వివరాలు మరణ రిజిష్టర్‌లోని వివరాలతో సరిపోవాలన్నారు. సంస్థల అదనపు కలెక్టర్ రమేష్, డీఆర్‌వో పద్మశ్రీ, జెడ్పి సీఈవో శైలేష్‌కుమార్, డీఆర్‌డీవో పీడీ శ్రీనివాస్, డీఎఫ్‌వో రవిప్రసాద్, జిల్లా పరిశ్రమల శాఖ జీఎం కృష్ణమూర్తి, ఇరిగేషన్ ఈఈ యేసయ్య, పీఆర్ ఈఈ తదితరులు పాల్గొన్నారు.



## మహిళా బిల్లును స్వాగతిస్తున్నాం

### ఎస్సీ వర్గీకరణకు కూడా పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలి

### ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్

**కొల్చారం, సెప్టెంబర్20 ప్రభాతవార్త:** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పార్లమెంట్‌లో మహిళా బిల్లును ప్రవేశపెట్టడాన్ని స్వాగతిస్తున్నామని ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్ మాదిగ అన్నారు. బుధవారం మండల పరిధలోని రంగంపేటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేన్ కల్పించడం హర్షణీయమన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ మహిళలు చట్టసభల్లోకి రావాలని, ఆకాశంలో సగ భాగం మహిళలదే అని అన్నారని గుర్తు చేశారు. తెలంగాణ ముద్దుబిడ్డ కల్వకుంట్ల కవిత ప్రపంచ మహిళా దినోత్స వం నాడు చేసిన పోరాట ఫలితమే మహిళా బిల్లు అన్నారు. బీజేపీ పార్టీ అధికారంలోకి రాగానే వంద రోజుల్లో ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని ఇచ్చిన మాటను ఏం చేశారని ప్రశ్నించారు. తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు నిండు అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మాణం చేసింది మీకు గుర్తు లేదా అన్నారు. ఏబీసీడీ వర్గీకరణ చేయకపోతే వచ్చే ఎన్నికల్లో మాదిగ ఉప కులాల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్రోళ్ల సంజీవయ్య, పెద్దలింగన్నగారి కిష్టయ్య, చిన్నగారి ముర్షత్, పీఎల్ నాగయ్య, పుర్ర మల్లయ్య, పెంటయ్య, బాలయ్య, పుర్ర మహేష్, గంగరాములు, ప్రతాప్, రాజు పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశం బహిష్కరణ

### ఎంపిటిసిలకు నిధులు కేటాయించడంలేదంటూ ప్లకార్డులతో నిరసన తెలిపిన సభ్యులు అర్ధంతరంగా రద్దయిన సమావేశం


సమావేశంలో ప్ల కార్డులు పట్టుకొని నిరసన తెలుపుతున్న ఎంపిటీసీలు

**కొండపాక, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంపిటీసీలను ఉత్స వ విగ్రహాలుగా మార్చి నిధులు, విధులు కేటాయించకుండా అగౌరవపరుస్తుందని మండల ఎంపిటీసీల ఫోరం మండల అధ్యక్షుడు చింతల సాయిబాబా ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఎంపిపి ర్యాగల్ల సుగుణ అధ్యక్షతన రైతు వేదికలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రారంభ ఉపన్యాసం చేసిన అనంతరం శాఖల వారిగా నివేదికలను కోరారు. వ్యవసాయ అధికారిని తన నివేదికను సభకు చదివి వినిపిస్తుండగా సాయిబాబా ఆధ్వర్యంలో ఎంపిటీసీలు ప్లకార్డులు చేతపట్టి నిరసన తెలుపుతూ ఎంపిటీసీలను ప్రభుత్వం మభ్యపెట్టె ధోరణి విడనాడలని, నిధులు, విధులు కేటాయించకుండా తమను ఉత్స వ విగ్రహాలుగా మారి ఒదని మండి పడ్డారు. సీఎం కేసీఆర్, ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీస్‌రావుతో మాట్లాడి తమ సమస్యలను పరిష్కరించాలని ఆయన ఎంపిపిని కోరుతూ నినాదాలు చేశారు. పోడియం వద్దకు చేరుకున్న ఎంపిటిసీలకు బిజెపి ఎంపిటిసి నందాల శ్రీనివాస్ అధికార పార్టీ ఎంపిటిసిలతో జత కలిసి ప్రభుత్వనికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిధులు కేటాయించే వరకు రాబోవు సమావేశాలకు సైతం రాబోమని తెల్చి చెప్పారు. అనంతరం సాయిబాబా మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం నిధుల పై హామి ఇచ్చినప్పటికి ఇచ్చిన హామి ఇప్పటి వరకు అమలుకు నోచుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీల్లో సర ్పంచ్‌లకు నిధులు కేటాయించిన విధంగా ఎంపిటీసీలకు సైతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాల ముందు జాతీయ జెండాను ఆవిష్కరించేలా ప్రభుత్వం అధికారికంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంపిటిఓ రాంరెడ్డి, ఎంపిపి సుగుణ, రైతు బంధు సమితి మండల కో ఆర్డినేటర్ ర్యాగల్ల దుర్గ్య ఎంపిటిసీలను సమాదాయించిన ఫలితం లేకుండా పోయింది. సమావేశాని బహిష్కరిస్తున్నమని చెప్పి సమావేశ మందిరం నుండి బయటకు వెళ్లిపోయారు. అనంతరం సభను రద్దు వేస్తున్నట్లు ఎంపిడిఒ ప్రకటించారు. గత మే నెలలో అకాల వర్షాలతో పంటలు దెబ్బతిన్న రైతులకు నష్ట పరిహారం చెల్లించడంలో సీఎం సొంత జిల్లాలోనే జాప్యం జరగడం పై సభ్యుల అగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపిటిసిలు గురజాడ బాలాజీ, పత్తి అంజనేయులు, ఎల్లు హరిత, అరుట్ల లక్ష్మి, భూములు గౌడ్, మంచాల అనసుయ, కో అప్షన్ మెంబర్ అజిమొద్దిన్, సర్పంచ్‌లు కొల శ్రీనివాస్, నీల మల్లేశం, సంజీవరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అక్రమమట్టి రవాణాను అరికట్టాలి


తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న గ్రామస్థులు

**హత్నూర సెప్టెంబరు 20,ప్రభాతవార్త:** హత్నూర మండలం గుండ్లమాచునూర్ గ్రామపరిధిలోని ప్రభుత్వ భూమినుండి అక్రమంగా మొరంమట్టిని తరలిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గుండ్లమాచునూర్ గ్రామస్థులు బుధవారం హత్నూర తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. గ్రామం పరిధిలోని సర్వేనెబంర్ 237లోని ప్రభుత్వ భూమినుండి రాత్రిపూట అక్రమంగా టిప్పర్ల ద్వారా ఇతర మండలాలకు మొరంమట్టిని తరలిస్తున్నాడని, ఇదే విషయంపై సంబంధిత అధికారులకు పిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. అక్రమ మట్టిని తరలింపును అడ్డుకున్న గ్రామస్థునిపై దాడికి పాల్పడ్డాడని వారు ఆరోపించారు. అక్రమ మట్టిరవాణా గతకొన్ని నెలలుగా సాగుతుందని, అయినా అధికారులు పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. అధికారుల అండదండలతోనే అక్రమ మట్టిరవాణ సాగుతుందని, దీనిపై జిల్లా ఉన్నాతాధికారులు వెంటనేచర్యలు తీసుకోవాలని వారుడిమాండ్‌చేశారు. ధర్నా కార్యక్రమంలో ఎంపిటిసి, ఉపసర్పంచ్ పలువురు వార్డు సభ్యులు,గ్రామస్థులు పాల్గోన్నారు.

## ప్రశాంతంగా నిమజ్జన వేడుకలు నిర్వహించాలి

### మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి

**గజ్వేల్, సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త):** వినాయక నవరాత్రి వేడుకల్లో భాగంగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి ఆధ్వర్యంలో బుధవారం వినాయక మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని అందరూ భక్తి శ్రద్ధలతో వినాయక పండుగను కలిసి మెలసి జరుపుకోవాలని పేర్కొన్నారు. సాధ్యమైనంత త్వరగా నిమజ్జనం రోజు ఊరేగింపులు ప్రారంభించి రాత్రి 10 గంటల వరకు నిమజ్జనం చేసేలా చూడాలన్నారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో చెరువు కట్టలపై అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, వినాయకులు నిమజ్జనం చేసే ప్రాంతంలో క్రేన్ల ఏర్పాటు, పరిసర ప్రాంతాల్లో గ్రావెల్‌తో చదునుచేసి భారికేడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో ప్రధాన రోడ్లలో కూడా గుంతలు ఉన్న చోట గ్రావెల్‌తో చదును చేసి లైటింగ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. అనంతరం గజ్వేల్ ఎసిపి మదత రమేష్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనాన్ని ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ శాఖ మీకు సహకరిస్తుందన్నారు. రాత్రి 10 గంటల లోపు వినాయకులు నిమజ్జనం అయ్యేవిధంగా నిర్వాహకులు చూడాలన్నారు. వినాయక విగ్రహాల వద్ద ఎలాంటి సమస్యలు వచ్చినా పోలీస్ శాఖకు తెలుపాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జకియొద్దీన్, మున్సిపల్ కమిషనర్ విద్యాధర్, సిఐలు జాన్‌రెడ్డి, రంగా కృష్ణ, కౌన్సిలర్లు రజితగౌడ్, బాలమణి, మామిడి విద్యారాణి శ్రీధర్, పంబాల అర్చన శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

# 30లోగా డబుల్ ఇళ్లు పంపిణీ చేయాలి

## కలెక్టర్ అధికారులకు ఆదేశాలు

**జహీరాబాద్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** నియోజకవర్గంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను ఈ నెల 30వ తారీఖులోగా లబ్ధిదారులకు అందించేందుకు అవసరమైన వసతులను ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలంలో ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా కులాలకు సంబం ధించిన కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి భూమి కేటాయింపు, ఇంటి పట్టాల పంపిణికి తగు ఏర్పాట్లు చేయాలని, రెవిన్యూ సమస్యలను పరిష్కరించాలని ఆర్‌డిఓ వెంకారెడ్డికి కలెక్టర్ సూచించారు. జహీరాబాద్, మొగుడం పల్లి, న్యాల్‌కల్, ఝురాసంగం మండలాల్లోని నాలుగు గ్రామాలలో మిషన్ భగీరథ నీటి సరఫరాకై నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మిషన్ భగీరథ ఎస్ఈ రఘువీర్‌కు సూచించారు. మైనార్టీ బంధు చెక్కులను లబ్దిదారులకు అందచేయడానికి సిద్ధం చేయాలని జిల్లా మైనార్టీ అధికారి దేవుజాకు సూచించారు. ఝురాసంగం మండల బిడెకన్నె గ్రామంలో మంజూరైన 52 కమ్యూనిటీ


అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

బోర్లను ప్రారంభించడానికి సిద్దం చేయాలని ఎస్సీ కార్పోరేషన్ ఈడిరామాచారికి తెలిపారు. హార్టికల్చర్ ప్లాంటేషన్ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఉద్యాన వన శాఖ డిడి వెంకటేశ్వర్లకు ఆదేశించారు. ఆయా అభివృద్ధి కార్యక్రమాలను త్వరిత గతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, మిషన్ భగీరథ ఈఈ, డిఈ, జహీరాబాద్ మున్సిపల్ కమీషనర్ మల్లారెడ్డి, సంగారెడ్డి, జహీరాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారులు, పబ్లిక్ హెల్త్ డిఈ తదితరులు పాల్గొన్నారు.

### న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుంటే..

## ఆందోళన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తాం



ఆందోళన కారులను అడ్డుకుంటున్న పోలీసులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** అంగన్‌వాడీ టీచర్ల, అయాల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించకుంటే అందోళన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా, రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాలస్వామిలు హెచ్చరించారు. అంగన్ వాడీ టీచర్లు, అయాలు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ బుధవారం చేపట్టిన ఛలో కలెక్టరేట్ కాస్త ఉద్రిక్తత పరిస్థితులకు దారితీసింది. పోలీ సులకు అందోళన కారుల మధ్య కొద్ది సేపు వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ సంద ర్భంగా అయన మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్ల, అయాల సమస్యలు పరిష్కరిం చాలని పలు మార్లు ప్రభుత్వానికి విన్నవించిన పట్టించుకోవడం లేదన్నారు. అంగన్‌వాడీ టీచర్లకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాల్సి ఉండుగా మొక్కుబడిగా రూ. 13650 మాత్రమే ఇస్తున్నా రని మండిపడ్డారు. పదవి విరమణ బెనిఫిట్స్ టీచర్లు రూ. 10 లక్షలు, అయాలకు రూ.5 లక్షలు ఇవ్వాలన్నారు. 8 యేండ్ల టిఎ, డిఎలను వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. సమస్యలు పరి ష్కారంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వాలకు పట్టిన గతే బిఆర్ఎస్ ప్రభు త్వానికి పడుతుందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి, జిల్లా కోశాధికారి జి.భాస్కర్, జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, ఇప్పకాయల శోభ, అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్‌జిల్లా కార్యదర్శి ఎం.పద్మ, జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ, కోశాధికారి పద్మ, యూనియన్ నాయకులు కళావతి, లక్ష్మి, శారద, అనిత, మాధవి, వసంత, శ్యామల, వీణ, సురేఖ, రామభూలక్ష్మి, నాగరాణి, విజయ, మంజుల పాల్గొన్నారు.



ఇంటింటికి తిరిగి మట్టిని సేకరించిన బిజెపి నాయకులు

**అమరవీరులను స్మరించుకుంటూ మట్టిని సేకరించిన బిజెపి నేతలు**

**హుస్నాబాద్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** తెలంగాణ అమరవీరులను స్మరించుకుంటూ మండలంలోని పందిల్ల గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు చెక్కబండి విద్యాసాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో మట్టిని సేకరించారు. ఈ కార్యక్రమం బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు లక్కిరెడ్డి తిరుమల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పందిల్ల ఎంపిటిసి సభ్యురాలు బాణాల జయలక్ష్మి, పూదరి శివలింగం, నమిలికొండ శ్రీనివాస్, బండి సంపత్, బొమ్మగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**ఓటరు లిస్టుపై రాజకీయ నేతలకు అవగాహన**



ఓటరులిస్టుపై రాజకీయపక్ష నేతలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

**హుస్నాబాద్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** రాజకీయపక్షాల నేతలతో బుధవారం హుస్నాబాద్ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఓటరులిస్టుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తహసీల్దార్ రవీందర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ సిబ్బంది పాల్గొన్నారు.

**మహిళా బిల్లు ప్రవేశ పెట్టడంతో బిజెపి నేతల హర్షం**



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**నర్సాపూర్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్ర మోడి పార్లమెంట్‌లో 33 శాతం మహిళ బిల్లు ప్రవేశ పెట్టడంతో చట్టసభల్లో మహిళలకు అధిక ప్రాధాన్యత లభిస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయిపల్లి గోపి, అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్ పేర్కొన్నారు. బుదివారం బిజెపి కార్యాలయంలో వారు జిల్లా నాయకులు రఘువీరారెడ్డితో కలిసి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి ఎదురు చూస్తున్న మహిళ బిల్లు కలను ప్రధాని నరేంద్ర మోడి పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి వారి కలను సాకారం చేశారని అన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సంగసాని సురేశ్, శివ్వంపేట మండల అధ్యక్షుడు రవిగౌడ్, నర్సాపూర్ పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, కౌడిపల్లి మండల అధ్యక్షుడు రాజేందర్, నాయకులు నాగేశ్‌గౌడ్ తదితరుల పాల్గొన్నారు.

**మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం**

**నార్సింగి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:** చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడాన్ని స్వాగతిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు సుతారి రాజ్యలక్ష్మీ, సుతారి దివ్యలత సమక్షంలో బీజేపీ శ్రేణులతో కలిసి ఎస్‌బీఐ ఎదురుగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు సుతారి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ మహిళలందరి తరపున ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సత్యపాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, కిసాన్ మోర్చా పున్న రమేష్, ప్రధాన కార్యదర్శి మైలారం లక్ష్మణ్, నాయకులు బాల్‌రెడ్డి, దాయం నరేష్, సుతారి దివ్య, రాజశేఖర్ రెడ్డి, పోచమ్మల స్వామి, పెద్దతండా బూత్ అధ్యక్షులు వసురాంనాయక్, మధు, కుక్కల గంగాధర్, శ్రీరామ్, మహేష్, నవీన్ పాల్గొన్నారు.

**కొమురవెల్లిలో...**



మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న బిజెపి నాయకులు

**కొమురవెల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** ప్రధాని మోడీ నేతృత్వంలో 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేస్తూ తీసుకొచ్చి మహిళలకు పెద్దపీట వేయడం సంతోషంగా ఉందని జనగామ అసెంబ్లీ నియోజకవర్గం కో-కన్వీనర్ దండ్యాల లక్ష్మారెడ్డి అన్నారు. కొమురవెల్లిలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు తీసుకొచ్చిన సందర్భంగా బుధవారం బిజెపి అధ్వర్యంలో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఘనబోయిన శ్రీనివాస్‌గౌడ్, బ్రాహ్మణపల్లి బాబు, పచ్చిమడ్ల అనిల్, మెరుగు హరికృష్ణ,రాజు,సందీప్, కిషోర్, కుమార్ పాల్గొన్నారు.

**సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శిగా వెంకటేశం**



నియామక పత్రం అందుకుంటున్న బానాపురం వెంకటేశం

**వర్గల్, సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త):** మండలంలోని నెంటూర్ గ్రామానికి చెందిన బానాపురం వెంకటేశంను కెసిఆర్ సేవా దళం రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కెసిఆర్ సేవా దళం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మహ్మద్ అమీర్ హుస్సేన్ బానాపురం వెంకటేశంకు నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చిట్కుల మహిపాల్‌రెడ్డి, కెసిఆర్ సేవాదళంసభ్యులు, బిఆర్ఎస్‌నాయకులు పాల్గొన్నారు.

**ఆశావర్కర్లకు రూ. 18 వేల వేతనం ఇవ్వాలి**

**కొల్చారం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:** ఆశావర్కర్లకు పనికి తగిన వేతనం రూ.18వేలు ఇవ్వాలని సంఘం నాయకురాలు సౌందర్య, రాములమ్మ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు రమేష్‌నాయక్‌కు సమ్మె నోటీసును అంద జేశారు. ఈ సందర్భంగా ఆశావర్కర్లు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ఆశావర్కర్లకు పనికి తగిన వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే సమ్మెకు దిగుతామని అన్నారు. ఈ కార్యక్రమం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోని ఆశా వర్కర్లు ఉన్నారు.



డాక్టర్ రమేష్‌కు సమ్మె నోటీసు అందజేస్తున్న ఆశావర్కర్లు

# మహిళా బిల్లు వద్దు..బిసి బిల్లే ముద్దు

**బిసి సంక్షేమ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షుడు మెట్టు గంగారాం**

**రామాయంపేట, సెప్టెంబరు 20,ప్రభాతవార్త:** 40సంవత్సరాల నుండి చట్ట సభలలో బీసీలకు 40 శాతం రిజర్వేషన్లు కావాలని పోరాడుతుంటే పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు మహిళా బిల్లు అని వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన రామాయంపేటలో మాట్లాడుతూ ఈ బిల్లుతో ఎరవకి లాభం అని ఆయన ప్రశ్నించారు. మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా పెట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ దేశ సంపద సృష్టించే బీసీలను ఇంకెన్ని రోజులు మోసం చేస్తారన్నారు. గత ప్రభుత్వాలు మోసం చేస్తే కాల గర్భంలో కలిసిపోయాయని, ఇప్పుడు మోసం చేస్తే బిజెపి ప్రభుత్వానికి అదే గతి పడుతుందన్నారు. బీసీల ఓపికను పరిశీలించోద్దని, బీసీల మంచితనాన్ని చేతకాని తనం అనుకోవద్దన్నారు. రానున్న చట్టసభ ఎన్నికల్లో బీసీలకు రాజకీయ పార్టీలు 50 శాతం టికెట్లు కేటాయించిన పార్టీకే ఓటేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కోనాపురం వెంకటి, చింతల శేఖర్, బీసీ నాయకులు శివకుమార్, రాజు, రెడ్డిమైన నరేష్, చిలుక వెంకటేశం, వెల్లుల్ల రమేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మెట్టు గంగారాం



హ్యూమన్‌రైట్స్ జిల్లా అధ్యక్షురాలిగా నియామకపత్రం అందుకుంటున్న షమీమ్

## హ్యూమన్ రైట్స్ ద్వారా సమస్యల పరిష్కారం

**-జిల్లా అధ్యక్షురాలు షమీమ్**

**గజ్వేల్, సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త):** నేషన్ హ్యూమన్‌రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ కార్యాలయాన్ని గజ్వేల్ పట్టణంలో ప్రారంభించారు. అలాగే నేషనల్ హ్యూమన్‌రైట్స్ జస్టిస్ కమిషన్ సిద్దిపేట జిల్లా చైర్మన్‌గా గజ్వేల్ పట్టణానికి చెందిన ఎండి.అజారొద్దీన్ జిల్లా అధ్యక్షులుగా షమీమ్‌ను ఎన్నుకొని వారికి నియామకపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి సమస్యలు, సామాజిక హక్కులు వినియోగించుకోవాలని, ఎలాంటి సమస్యలకైనా, ఆస్తి తగాదాలు, భార్యభర్తల సమస్యలు, ప్రభుత్వపరంగా భంగంకలిగినా, ఉల్లంగించిన హ్యూమన్‌రైట్స్ నుండి న్యాయం పొందవచ్చునన్నారు. ఎలాంటి సమస్యలకైనా నేషనల్ హ్యూమన్‌రైట్ జస్టిస్ కమిషన్ గజ్వేల్ కార్యాలయంలో ఫిర్యాదు చేసుకోవచ్చని లేదా ఫోన్ నెం.888 5433782 నెంబర్‌లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్‌రైట్స్ సోషల్ జస్టిస్ యూత్ అధ్యక్షుడు వాజిఫ్‌ఉమేర్, రాష్ట్ర పిఆర్‌ఓ ఇఫ్రత్‌జహాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ జకియోద్దీన్, కౌన్సిలర్ గోపాల్‌రెడ్డి, జిల్లా చైర్మన్ అజారొద్దీన్, జిల్లా అధ్యక్షురాలు షమీమ్, రజియాబేగం, ఆర్‌పి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

**సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం : సర్పంచ్**



మాందాపూర్‌లో పంచాయతీ భవనానికి శంఖుస్థాపన చేస్తున్న బిక్షపతిగౌడ్

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 20,ప్రభాతవార్త:** సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం, మారుమూల పల్లెల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని మాందాపూర్ సర్పంచి బిక్షపతిగౌడ్ అన్నారు. టీ మాందాపూర్ గ్రామంలో నూతన పంచాయతీ భవన నిర్మాణానికి ఆయన శంఖుస్థాపన చేశారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఎల్లవేళల కృషి చేస్తున్నారన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా ఈ ప్రభుత్వం ప్రజారంజక పాలన కొనసాగిస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రసాద్ గౌడ్, ఉప సర్పంచి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**కెసిఆర్‌కు మద్దతుగా మైనార్టీల ఏకగ్రీవ తీర్మానం**



మంత్రి హరీష్‌రావుకు తీర్మాణ పత్రం అందజేస్తున్న మైనార్టీ నాయకులు

**గజ్వేల్, సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త):** కెసిఆర్ మూడోసారి గజ్వేల్ ఎమ్మెల్యేగా పోటీచేసి మూడోసారి సిఎం కావాలని గజ్వేల్ తంజిముల్ మజీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ యూసుఫొద్దీన్, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ జాఫర్‌ఖాన్, బిఆర్ఎస్ నేత ఖాజా విరాసత్‌అలీ, పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరాలు పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డితో కలిసి తంజిముల్ మజీద్ కమిటీ సభ్యులు మంత్రి హరీష్‌రావును కలిసి సిఎం కెసిఆర్‌కు మద్దతుగా చేసిన ఏకగ్రీవ తీర్మానపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనార్టీలకు గజ్వేల్‌లో షాదిఖానా, మదీనకాంప్లెక్స్, తంజిముల్ మజీద్‌ను అన్నిహంగులతో తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్‌దే అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎం.ఎ.రహీం, మహ్మద్ సమీర్, కో-ఆప్షన్ సభ్యులు ఉమర్, ఇస్మాయిల్, మహ్మద్ రియాజ్, షేర్ అలీ, అబ్దుల్లా, ఇమామొద్దీన్, సలీం, పాషా, చాంద్‌పాషా, ఇక్బాల్, జహీర్, నయీం తదితరులు పాల్గొన్నారు.

**ఉపాధ్యాయ వృత్తి గౌరవనీయమైంది : ఎంఇవో**

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 20,ప్రభాతవార్త:** ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని, విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి మరువలేనిదని మండల విద్యాధికారి బుచ్చయ్యనాయక్ అన్నారు. బుధవారం చిన్నశంకరంపేటలో గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ఉన్న వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 18 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. విద్యార్థి దశ నుంచే ఉపాధ్యాయులు, విద్యార్థులకు క్రమశిక్షణ, చదువుపై ఆసక్తిని కలగచేస్తే వారు భవిష్యత్తులో ఉన్నస్థాయికి చేరుతారన్నారు. విద్యార్థులను లక్ష్య సాధన దిశగా నడిపించే బాధ్యత ఉపాధ్యాయులదే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ప్రవీన్,రాష్ట్ర కార్యదర్శి పోచయ్య, ఎస్ఐ నారాయణ, ఉపాధ్యాయులు జి విశ్వనాథం, రాములు, లింగం,జయశ్రీ, కళ్యాణి,జబ్బర్,కృష్ణ, సౌజన్య, నర్గిన్, ప్రవీణ్ కుమార్, రామచంద్రారెడ్డి, ఫయాజ్, మహేందర్‌రెడ్డి, సౌజన్య, విటోబా, వేణుగోపాల్, రేణుక, శ్యాంసుందర్‌లు ఉన్నారు.



మాట్లాడుతున్న ఎంపిపి లావణ్య అంజన్‌గౌడ్

## సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

**ములుగు, సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త):** అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపిపి పెద్దబాల్ లావణ్య అంజన్‌గౌడ్ తెలిపారు. బుధవారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు వారి నివేదికలను సమర్పించారు. అనంతరం ఎంపిపి లావణ్య మాట్లాడుతూ మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేసిందని, ఆ నిధులను సక్రమంగా వినియోగించుకోవాలని అన్నారు. సమావేశంలో డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, ఏఎంసి చైర్మన్ మహ్మద్ జహంగీర్, జెడ్‌పిటిసి నర్సంపల్లి జయమ్మ అర్జున్‌గౌడ్, వైస్ ఎంపిపి వీరన్నగారి దేవేందర్‌రెడ్డి, జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ సలీం, రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి, మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు లింగారెడ్డి, ఎంపిడిఓ వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

**పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి**

**-మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి**



మాట్లాడుతున్న యాదగిరి

**గజ్వేల్, సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త):** ఢిల్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఈ పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదం చేయాలని మాదిగ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి డిమాండ్ చేశారు. బుధవారం ఢిల్లీ జంతర్‌మంతర్‌లో జరిగిన మహాధర్నా కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పిస్తామని చెప్పి పది సంవత్సరాలు గడిచినా వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రతిపక్ష పార్టీలు మోసం చేస్తున్నాయని, ఈ విషయంలో పూర్తి స్పష్టతతో ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు పెట్టేవిధంగా వత్తిడి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మరాటి కృష్ణమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి మరాటి సంతోష్, మాదిగ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు జోగు రవికుమార్, ఎంఈఎఫ్ జిల్లా కన్వీనర్ నవజీవన్ తదితరులు పాల్గొన్నారు.

**విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం**

**కొండపాక, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో బుధవారం మేడ్చల్‌లోని మెడిసిటి హస్పిటల్ సహకరంతో సర్పంచ్ చిట్టి మాధురి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బిపి, షుగర్, చెవి, ముక్కు, గొంతు, కంటీ, హెర్నియ, ట్యూమర్స్, థాయిరాయిడ్, గర్భ సంచికి సంబంధించిన పరీక్షలుతో పాటు ఊపిరితిత్తులు, చర్మ సమస్యలు, మోకాళ్ళు, నడుము నొప్పులకు ఉచిత పరీక్షలు నిర్వహిచి మందులు పంపిణీ చేశారు. శిబిరంలో 130 మందికి పరీక్షలు నిర్వహించారు.మరికొన్ని సమస్యలకు మెడిసిటి హస్పిటల్‌కు రావాలని సూచించారు. అవసరం ఉన్న వారికి అపరేషన్లు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు సౌమ్య, అవినాష్, సుమన, భషీర్, సిబ్బంది శ్రీలత, సుధాకర్, నాగార్జున, నవీన్ పాల్గొన్నారు.

## గాడిపల్లి భాస్కర్‌కు ఘన సన్మానం

**గజ్వేల్, సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో గణనాథునికి మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, కొండపోచమ్మ దేవాలయ డైరెక్టర్ గోలి సంతోష్‌లు గాడిపల్లి భాస్కర్‌ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గాడిపల్లి భాస్కర్ ప్రజా నాయకుడు అని, గతంలో మున్సిపల్ చైర్మన్‌గా మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు గుండు మల్లేశం, శ్రీనివాస్, తిరుపతి, ఎల్లం, రాజారాం, వెంకట్, ఎక్బాల్ తదితరులు పాల్గొన్నారు.



గాడిపల్లి భాస్కర్‌ను సన్మానిస్తున్న గోలి సంతోష్

# మహిళ సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రణాళికలు సిద్దం చేయాలి

**ఐబి డిపిఎం కెనడీ**

**కౌడిపల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** మండలంలోని మహిళ సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందెలా ఐకెపి సిబ్బంది మంచి ప్రణాళికలను సిద్దం చేయాలని ఐబి డిపిఎం కెనడీ పేర్కొన్నారు. బుధవారం కౌడిపల్లి ఐకెపి కార్యాలయంలో మండల సమైక్య అధ్యక్షురాలు మమత అధ్యక్షతన 14వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి రాజునాయక్, జేడ్పిటీసి కవిత, ఐబి డిపిఎం కెనడీ, డిపిఎం ఫామ్ పిజియన్ ప్రకాష్, బ్యాంక్ లింకెజీ డిపిఎం వెంకట్, ఏపిఎం రామ్, ఐసిడిఎస్ సిడిపిఓ హేమ భార్గవి తదితరులు హాజరయ్యారు. వివిధ గ్రామాలనుండి విచ్చేసిన మహిళ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులను ఉద్దేశించి మండల సమైక్య సంఘం అధ్యక్షురాలు మమత మాట్లాడుతూ రుణాలు పొందిన గ్రూపు సభ్యులు క్రమం తప్పకుండా ప్రతి నెల వాయిదాలను కట్టి బ్యాంక్, ఐకెపి సిబ్బందికి సహకరించాలన్నారు. ఐబి డిపిఎం కెనడీ మాట్లాడుతూ మహిళ గ్రూపు సభ్యులకు బ్యాంక్ నుంచి రుణాలను ఐకెపి సిబ్బంది ఇప్పించి ఎప్పటికప్పుడు గైడెన్స్‌లు ఇవ్వాలన్నారు. అనంతరం గత ఏడు జరిపిన జమలు, చెల్లింపులు,ఆదాయం వ్యయాలు, విజయాలను చదివి వినిపించారు.

ఈ కార్యక్రమంలో ఏపిఎం సంగమేశ్వర్, రామ్, సిపిలు దత్తాత్రేయ, నర్సింహులు, నాగరాజు, రమేష్, శ్రీకాంత్, లక్ష్మి, మండల సమైక్య కార్యవర్గం సభ్యులు, గ్రామ సంఘాల పదాధికారులు, మండల సమైక్య సిబ్బంది తులసి, ఆపరేటర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఐబి డిపిఎం కెనడీ



చెట్టు కిందే వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

## ఆరెపల్లిలో ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలి

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్**

**హుస్నాబాద్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరెపల్లిలో ఆరోగ్య కేంద్రం లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు గడిపె మల్లేష్ ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య కేంద్రం లేకపోవడం వల్ల చెట్ల కిందే వైద్య పరీక్షలు చేయాల్సి వస్తోందని తెలిపారు. ఈ విషయంపై సత్వరమే జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రభుత్వం పట్టించుకుని ఆరెపల్లిలో ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని మల్లేష్ డిమాండ్ చేశారు.

**జర్నలిస్టుపై దాడి చేసినవారిపై చర్యలు తీసుకోవాలి**



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**టేక్మాల్ ,సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** అల్లాదుర్గం జర్నలిస్టు వీరేందర్‌పై దాడిచేసిన అధికార పార్టీ ఎంపిపి అధ్యక్షులపై చర్య తీసుకోవాలని టియుడబ్ల్యుజె, (ఐజెయు) నాయకులు ఆనంద్, టేక్మాల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు భాగయ్య డిమాండ్ చేశారు ఈ సందర్భంగా టేక్మాల్ బస్టాండ్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు జర్నలిస్టులు నల్లబ్యాడ్జీలు ధరించి ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట భైటాయించి ఆందోళన చేశారు. ఈ సంసందర్భంగా వారు మాట్లాడుతూ, జర్నలిస్టు నాయకుడే అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ అయి ఉండి జర్నలిస్టులపై భౌతిక దాడులకు ప్రోత్సహించటం ఎంత వరకు సమంజసమని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మజార్ ప్రశ్నించారు. పార్టీలో అసంతృప్తి లేకుంటే ఖండించాల్సింది పోయి దాడులకు పాల్పడడం ఏంటన్నారు.దాడికి పాల్పడిన వారు ఎంతటివారైనాసరే చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం తహసీల్దార్ మల్లయ్యకు వినతిపత్రం అందజేశారు. ఇందులో సీనియర్ నాయకులు మహేందర్‌రెడ్డి, బీరప్ప, నాగరాజు, ధనుంజయ,రమేష్, రాజు, నర్సింలు ప్రేమ్‌కుమార్, నవీన్, సాయిలు, సుధాకర్, కుమార్, నరేందర్, అశోక్, రాము,వెంకట్, రవీందర్‌లతో పాటు తదితరులున్నారు.

**వినాయక నిమజ్జన స్థలాన్ని పరిశీలించిన అధికారులు**



నిమజ్జన స్థలాన్ని ఏర్పాట్లను పరిశీలిస్తున్న సిఐ, మున్సిపల్ కమిషనర్

**నర్సాపూర్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** వినాయక నిమజ్జన కోసం నర్సాపూర్ పట్టణంలోని రాయరావు చెరవు వద్ద సిఐ షేక్‌లాల్ మధార్, ఎస్ఐ శివకుమార్, మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జన స్థలంలో ఏర్పాటు చేసిన బ్యారి కేడ్లను వారు పరిశీలించారు. అంతేగాక రాయరావు చెరువులో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. నిమజ్జనం రోజున పోలీస్ సిబ్బంది, మున్సిపాలిటీ సిబ్బందిని ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**పార్లమెంటు ప్రస్తుత సమావేశాల్లో మాదిగ ఉపకులాల**

## వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలపాలి

**-మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష**

**మెదక్ అర్బన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:** పార్లమెంటు ప్రస్తుత సమావేశాల్లో మాదిగ ఉపకులాల ఏబీసీడీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలపాలని డిమాండ్ చేస్తూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో బుధవారం రిలే నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ యువజన జిల్లా అధ్యక్షులు బాలరాజు, రామస్వామి, ప్రభాకర్, కిరణ్, లింగం, సిద్ధిరాములు, మహిళా నాయకురాళ్లు శాంత, బాలమణి, లక్ష్మీ, సువర్ణలు మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాలు ముగిసేలోపు మాదిగ ఉపకులాల ఏబీసీడీ వర్గీకరణకు చట్టబద్ధత ఆమోదం తెలపాలని డిమాండ్‌చేశారు. 30 ఏళ్లుగా మాదిగ ఉపకులాల జీవితాలతో బీజేపీ ప్రభుత్వం చెలగాటమాడుతుందన్నారు. యువకులకు ఉద్యోగాలు అందకా వారి జీవితాలను అంధకారం చేస్తుందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష బృందాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని, బీఆర్ఎస్ ఎంపీలు పార్ల మెంట్‌లో వర్గీకరణపై ప్రస్తావించాలన్నారు. ఎస్సీ వర్గీకరణపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సరైన సమయంలో గుణపాఠం చెప్తామన్నారు.

**విద్యార్థులకు బ్యాగులు పంపిణీ**

**కొమురవెల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** బిఆర్ఎర్ ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థులకు సహాయం అందిస్తామని ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్‌రెడ్డి అన్నారు. ఫౌండేషన్ అధ్వర్యంలో బుధవారం మండల పరిధిలోని గౌరాయిపల్లి పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అనేక సేవ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. పేద విద్యార్థులను అదుకోవడమే తమ ఫౌండేషన్ లక్ష్యమన్నారు. ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ బిఆర్ఎర్ ఫౌండేషన్ అధ్వర్యంలో రాబోయే రోజుల్లో విద్యార్థులకు మరిన్ని సేవ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. భవిష్యత్‌లో మంచి మంచి సేవ కార్యక్రమాలతో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం సూర్యనారాయణ, ఉపాధ్యాయులు భాస్కర్, కిషన్, రాజయ్య, నవీన్‌కుమార్, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ రమణారెడ్డి, నాయకులు కొయ్యడ శ్రీనివాస్, వల్లాద్రి అంజిరెడ్డి, నరసింహ్మారెడ్డి, చల్లా శ్రీనివాస్‌రెడ్డి, మాట్ల మురళి, శ్రీనివాస్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

**త్రిశూలం, డమరుకం ఏర్పాటుకు భూమి పూజ**

**కొమురవెల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలోని గుట్టపైన త్రిశూలం, డమరుకం కోసం భూమి పూజ నిర్వహించారు. పూజలో ఈవో బాలాజీ, ఆలయ చైర్మన్ గీస బిక్షపతిలు మాట్లాడుతూ మల్లన్న భక్తుల సహకారంతో ఆలయాన్ని నిరంతరం అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఆలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటు ముందుకు సాగుతున్నామన్నారు. మల్లన్న ఆలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటిసి సిద్దప్ప, ఎఈవో అంజయ్య, అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, ధర్మకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న దృశ్యం



అక్రమంగా నిర్మించి షెడ్డులను కూల్చివేస్తున్న దృశ్యం

## అక్రమాలను ఉపేక్షించేది లేదు : ఇరిగేషన్ డీఈ

**అమీన్‌పూర్, సెప్టెంబర్20 ప్రభాతవార్త:** ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్‌లలో నిర్మాణాలు చేపట్టి కబ్జాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని ఇరిగేషన్ డీఈ రామస్వామి తెలిపారు. ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి సోమవారం సంయుక్తంగా డ్రైవ్ చేపట్టారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 119లోని పెద్ద చెరువు బఫర్ జోన్‌లో అక్రమంగా నిర్మించిన షెడ్డులను కూల్చి వేశారు. కొందరు అక్రమార్కులు బఫర్ జోన్ ప్రాంతంలో మొరం మట్టి, భవన నిర్మాణ వ్యర్థాలు వేసి అమీన్‌పూర్ పెద్ద చెరువు ఎఫ్‌టీఎల్ ప్రాంతాన్ని నింపారని, జేసీబీ సహాయంతో ఎఫ్‌టీఎల్ ప్రాంతంలో నింపిన భవన నిర్మాణ వ్యర్థాలను, మట్టిని తొలగించాలని ఇరిగేషన్ డీఈ రామస్వామి తెలిపారు. ఎఫ్‌టీఎల్ ప్రాంతం కబ్జాకు యత్నించిన వాళ్లపై పలుసార్లు కేసు నమోదు చేశామని, బఫర్ జోన్‌లు, ఎఫ్‌టీఎల్ ప్రాంతంలో మట్టి నింపి భూ ఆక్రమణలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

### గణనాథునికి పూజలు నిర్వహించిన

## మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి



గణనాథునికి పూజలు నిర్వహిస్తున్న పాండురంగారెడ్డి

**అమీన్‌పూర్, సెప్టెంబర్20 ప్రభాతవార్త:** అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని 33వ వార్డు వాణి నగర్, వేదిర టౌన్‌షిప్, టీపీఆర్, ఆనంద్ నగర్ కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో భక్తులు గణనాథుడిని ఆరాధించుకోవాలని తెలిపారు. గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళలా మున్సిపాలిటీ ప్రజలకు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం వాణి నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రావిటీ ఫిట్‌నెస్ వ్యాయామశాలను మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యనరకమంలో స్థానిక కౌన్సిలర్ కల్పన ఉపేందర్‌రెడినద, బీఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

## ఉసికెబావిలో అన్నదాన కార్యక్రమం



అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**అమీన్‌పూర్, సెప్టెంబర్20 ప్రభాతవార్త:** అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఉసికెబావి హనుమాన్ దేవాలయంలో గణేష్ విగ్రహాన్ని ప్రతిష్టించారు. బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి ఉసికెబావి వాసులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీరంగుట్ట భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ ఏనుగు తులసిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, నవీన్ పాల్గొన్నారు.

## అండర్‌గ్రౌండ్ డ్రైనేజి పనులకు శ్రీకారం



అండర్‌గ్రౌండ్ డ్రైనేజి పనులను ప్రారంభిస్తున్న కార్పోరేటర్

**రామచంద్రాపురం, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని రామచంద్రారెడ్డి నగర్ కాలనీలో అండర్ గ్రైండ్ డ్రైనేజి పను ల నిర్మాణానికి కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ బుధవారం భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి శ్రీకారం చుట్టారు. 4 లక్షల రూపాయలతో నిర్మించనున్న డ్రైనేజి పనులు పూర్తయితే కాలనీలో నెలకొన్న సమస్యలు దూరమవుతాయని కార్పోరేటర్ పుష్పనగేష్ పేర్కొన్నారు. డివిజన్‌లోని ఆయా కాలనీల్లో అభివృద్ధి పనుల ఏర్పాటే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు కార్పోరేటర్ వివరించారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ జనార్దన్, ఇంజనీరింగ్ ఏఈ ప్రభు, కాలనీ అధ్యక్షులు చంద్రశేఖర్ గుప్త, జగన్నాథ్‌రెడ్డి, వాసుదేవ్, సిఎం మల్లేష్, రాజిరెడ్డి, నాగభూషణం, సుధాకర్, మదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇరాక్‌పల్లిలో తాగునీటి సమస్య

**నాగల్‌గిద్ద, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** మండలంలోని ఇరాక్‌పల్లి గ్రామానికి మిషన్ భగీరథ నీరు నిత్యం సరఫరా కావడం లేదని, ఫలితంగా గ్రామస్థులు తాగునీటి కోసం తహతహలాడాల్సిన దుస్థితి దాపురించిందని సర్పంచ్ విఠల్‌రావు విచారం వ్యక్తం చేశారు. గ్రామానికి గత 15 రోజులుగా నీరు సరఫరా కావడం లేదని సంబంధిత కాంట్రాక్ట పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయినా ప్రయోజనం లేకుండా పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

### కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న వివిధ పార్టీ కార్యకర్తలు

**దుబ్బాక, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీతోనే దుబ్బాక నియోజకవర్గం సాధ్యమని గ్రాహించిన చిట్టాపూర్ గ్రామానికి చెందిన తీగల సాయి గౌడ్, ముఖేష్, ఆదర్శ, వినయ్, సాయికుమార్, ప్రవీష్ కుమార్, ప్రంశాతులు తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి, దుబ్బాక నియోజకవర్గ నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం దుబ్బాక పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం, మా గ్రామం కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని గ్రాహించే కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు.

### హెచ్ఎం ఇండియా మూడవ స్టోర్ ప్రారంభం

అత్యుత్తమ ఫ్యాషన్ అంతర్జాతీయ రిటైలర్ హెచ్ఎం ఇండియా హైదరాబాద్‌లో తన మూడవ స్టోర్‌ను ప్రారంభించింది. నగరం యొక్కషాపింగ్ ల్యాండ్ స్కేప్‌ను ఈ ఉత్తేజకరమైన అదనంగా ఉన్న తదిపరి ప్రీమి యామల్‌లో ఉంది. ఇది సుందరమైన ఇరమ్ మంజిల్ ప్రాంతంలో ఉంది.

### గ్రూమింగ్, స్టైలింగ్ ఉత్పత్తుల్లో ప్రవేశించిన మార్ఫీ రిచర్డ్స్

భారతదేశంలోని ప్రముఖ ప్రీమియం కిచెన్ గృహోపకరణాల బ్రాండ్ మార్ఫీ రిచర్డ్స్ వ్యక్తిగత గ్రూమింగ్ స్టైలింగ్ ఉత్పత్తుల విభాగంలోకి ప్రవేశిస్తున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా బజాజ్ ఎలక్ట్రికల్ లిమిటెడ్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ బిజినెస్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ రవీంద్ర సింగ్ నేగి మాట్లాడుతూ భారతీయ యువ వినియోగదారుల్లో మనం చూస్తున్న అతిపెద్ద ట్రెండ్‌లలో స్వీయ సంరక్షణ గ్రూమింగ్ అనేవి ప్రముఖంగా కనిపి స్తున్నాయన్నారు. మహిళలు, పురుషుల ఇరువురు వీటిని తమ దిన చర్యలో భాగంగా చేసుకుంటున్నారన్నారు.

# గ్రామాల్లో బెల్టుషాపులపై చర్యలేవి?

### సర్వసభ్య సమావేశంలో అధికారుల నిలదీత



బెల్టుషాపులపై అధికారులను నిలదీస్తున్న నాదులాపూర్ సర్పంచు సత్యనారాయణ

**జోగిపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** గ్రామాల్లో బెల్టుషాపులు అరికట్టే విషయంలో ఎక్సైజ్ అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని మండల పరిధిలోని నాదులాపూర్ సర్పంచు సత్యనారాయణ ఆరోపించారు. బుధవారంనాడు జోగిపేటలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి బాలయ్య అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన ఎక్సైజ్ అధికారుల తీరుపై మండిపడ్డారు. తమ గ్రామలో బెల్టుషాపులు విచ్చలవిడిగా నడుస్తున్నా యని, వీటివల్ల గ్రామాల్లో అనుకోని సంఘటనలు జరి గి ఇబ్బందులు ఎదరౌతున్నాయని విమర్శించారు. ఈ విషయంలో గతంలోనే ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీఈ ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదన్నారు. ఈ పరిస్థితి కేవలం ఒక్క గ్రామంలోనే కాదని, దాదాపుగా అన్నిగ్రామాల్లో ఉందంటూ ఎర్రారం సర్పంచు ప్రవీణ్‌రెడ్డి(వెంకటరెడ్డి) విమర్శించారు. ఈ విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకునేలా చూస్తామని ఎంపిపి బాలయ్య హామీ ఇచ్చారు. ఇకపోతో ప్రస్తుతం అంగన్‌వాడీల ధర్నా నిర్వహిస్తున్న సందర్భంలో గ్రామాల్లో అంగన్ వాడీ కేంద్రాలు తెరిపించేందుకు గ్రామ కార్యదర్శులు, సర్పంచులు సహకరించాలని సిడిపిఒ రేణుక విజ్ఞప్తి చేశారు. అయితే ఈ రెండు అంశాలు తప్పితే మిగతా సమావేశంసాదాసీదానా కొనసాగింది. ఎలాంటి ప్రశ్నలు, విమర్శలుకానీ సభ్యుల నుంచి ఎదురు కాలేదు. దీంతో ఎజెండా ప్రకారం వివిధశాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. ఎంపిపి వైస్‌చైర్మెన్ మహేశ్వర్‌రెడ్డి, డిసిఎంఎస్ డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి, ఎంపిడివో సత్య నారాయణ, ట్రాన్స్‌కో ఎఇ శ్రీనివాస్, ఎంపివో సౌజన్య, పిఆర్ ఎఇ మొగులయ్య, ఎంఇవో క్రిష్ణ, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు క్రిష్ణాగౌడ్, సర్పంచులు అనిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అతివేల మానిక్

## అసైన్డ్ భూముల పరిరక్షణ కోసం ఉద్యమం : కెవిపిఎస్

**సంగారెడ్డి మున్సిపాలిటి సెప్టెంబరు 20,ప్రభాతవార్త:** దళితు అసైన్డ్ భూముల పరిరక్షణ కోసం ఉద్యమం చేపడతామని, ప్రభుత్వభూముల కబ్జాలకు పాల్పడుతున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుకోవాలని కెవిపి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతివేల మానిక్ అన్నారు. బుదవారం సంగా రెడ్డిలోని సుందరయ్య భవన్లో కుల వివక్ష వ్యతరేక పోరాట సంఘం సం గారెడ్డిజిల్లా కమీటి విసృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొం తమంది రియల్ ఎస్టేట్‌వాళ్ళు యథేచ్చగా అసైన్‌భూముల కాబ్జాలకు పాల్ప డతున్నారని అన్నారు. జిల్లాలోని చాల మండలాల్లో అసైన్డ్‌భూములు కబ్జాకు గురయ్యాయని అన్నారు. సంబందిత అధికారులకు తెలిసినా చర్య లు తీసుకోవడంలేదని ఆరోపించారు. అసైన్డ్ భూముల పరిరక్షణకు ఉద్యమం చేపడతామని ఆయన అన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు పి.అశోక్, ఎం. శివ, ప్రవీన్, కె.మహేష్, మోహన్‌దాస్, జయ్‌కుమార్, మల్లేశ, దివాకర్, ప్రభు, కృష్ణ తదితరులు పాల్గోన్నారు.

## ఏస్సీవర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి : ఎమ్మార్పీఎస్



రిలే నిరాహారదీక్షల్లో పాల్గొన్న నాయకులు

**హత్నూర సెప్టెంబరు 20,ప్రభాతవార్త:** ఏస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం హత్నూర మండలం దౌల్తాబాద్ చౌరస్తాలో రిలే నిరహారదీక్షలను చేపట్టారు. ఈ రిలీనిరహారదీక్షలను హత్నూర మండలయూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు వరిగుంతం కృష్ణ ప్రారంభించారు. ఈసందర్బంగా ఏమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మైసగల్ల బచేంద్ర మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల్లో ఏస్సీ వర్గీకరణబిల్లును ప్రవేశపెట్టి, కేంద్రప్రభుత్వం మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ అదేశాలమేరకు రాష్ట్రవ్యాప్తంగా రీలే నిరహరదీక్షలు చేట్టామని అన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే తమ అందోళనలు మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. కార్యాక్రమంలో ఏమ్మార్పీఎస్ నాయకులు గందగల్ల ప్రసాద్, ఎం.సురీష్, దేవులపల్లి హహేష్, మచ్కురి సాయిలు, గందగల్ల వీరయ్య, మచ్కురి మల్లేశం, ఎం.రాజు, డి.నవీన్, ఎం.గణేష్, ఊట్ల నాగరాజు, మల్లేశం పాల్గోన్నారు.

## ఎమ్మెల్యే రఘునందన్‌రావు అక్బర్‌పేటభూంపల్లి మండల ఏర్పాటుపై చర్చలకు సిద్దమా?

### అక్బర్‌పేటభూంపల్లి బిఆర్ఎస్ అధ్యక్షుడు జిడిపల్లి రవి

**దుబ్బాక (అక్బర్‌పేట భూంపల్లి), సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** అక్బర్‌పేటభూంపల్లి మండల ఏర్పాటు నేనే చేసాను అని చెప్పుకునే ఎమ్మెల్యే రఘునందన్ రావు అక్బర్‌పేటభూంపల్లి ఏర్పాటుపై చర్చలకు సిద్దమా అని మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు జిడిపల్లి రవి సవాలు విసిరారు. అక్బర్‌పేటభూంపలి మండల కేంద్రంలో బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రామలింగా రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే అక్బర్‌పేటభూంపల్లి మండాలన్ని ఏర్పాటు చేయాలని సిఎం కేసిఆర్‌కి వినతి పత్రం అందించి మండల ఏర్పాటుకు తన వంతు కృషి చేశారని, అయన మరణాంతరం ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి, మంత్రి హరీష్ రావు చోరవతోనే అక్బర్‌పేటభూంపల్లి నూతన మండాలన్ని ఏర్పాటు చేసుకొవాడం జరిగిందన్నారు. నేను ఎమ్మెల్యే గా గెలిచాకనే నూతన మండల ఏర్పాడిందని చెప్పుకోవాడం సిగ్గుచేటన్నారు. నూతన మండల ఏర్పాటుపై ఎమ్మెల్యే రఘునంధన్ రావు చర్చకు సద్దమా అని ప్రశ్నించారు. ఎల్కదుర్తి నుండి మెదక్ జాతీయ రహదారికి 2018లోనే జీఓ వచ్చిందిని, 2018లో వచ్చిన జీఓను కైదా నేనే తెచ్చాను అని చెప్పుకోవాడం సరికాదన్నారు. దుబ్బాకలో రహదారులు నిర్మాణానికి బై ఎలక్షన్ కన్న ముందే నిధులు మంజూరి కావడం జరిగాయని, పెండిగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. మంత్రి హరీష్ రావు, ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి చోరవతోనే దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి పనులను పూర్తి చేస్తే కత్తెర పట్టుకుని ప్రారంభం కాడ ఎమ్మెల్యే రఘునంధన్ రావు ఉంటున్నారని ఆరోపించారు. ఎన్నికలకు మందు ఇచ్చిన హామీలను మరిచి ప్రజలకు మాయా మాటలు చెప్పి ఎమ్మెల్యే గెలిచాక హామీలను తుంగలో తొక్కి మాయా మాటలతో ప్రజలను బోల్తా కొడుతున్నారన్నారు. ఎమ్మెల్యేగా గెలిచాక దుబ్బాక అభివృద్ధికి ఏ ఒక్క రూపాయి తెచ్చారో ప్రజలకు తెలుపాలన్నారు. మైక్ దోరికితే చాలు అబద్ధపు మాటలు, అబద్ధపు ప్రచారాలు తప్ప చేసేది ఎమి లేదన్నారు. బిజెపిలో ఉన్న కార్యకర్తలు మీ మాటలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు.

### డొవ్వూర్ తండాలో ఎస్టీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి శ్రీకారం

**-భూమి పూజ చేసి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే**

**మనూర్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** మండలంలోని డొవ్వూర్ తండాలో 5 లక్షల రూపాయలతో ఎస్టీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి బుధవారం భూమి పూజ కార్యక్రమాలు నిర్వహిచి పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షులు కొంగరి జయశ్రీ మోహన్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు విఠల్‌రావు పాటిల్, మాజీ సర్పంచ్ మారుతి, నాయకకులు రాథోడ్ రవీందర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన హోతి(కే) తండా యువకులు

### ఖండువాలు కప్పిస్వాగతించిన జైపాల్‌రెడ్డి

**జహీరాబాద్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** మండలంలోని హోతి(కె) తండాకు చెందిన యువకులు బుధవారం భారతీయ జనతా పార్టీలో చేరారు. పార్టీలో చేరిన యువకులను మాజీ డిసిసిబి చైర్మన్, బిజెపి నాయకులు మొగిలిగుండ్ల జైపాల్‌రెడ్డి పార్టీ ఖండువాలు కప్పి స్వాగతం పలికారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంచందర్ రాజనర్సింహా, పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు సుధీర్ బండారి, తుకారాం ముదిరాజ్, రాథోడ్ పాండు, వినోద్, సతీష్, సుభాష్, మోహన్, ఆఫ్సర్ దిల్‌దార్ తదితరులు పాల్గొన్నారు.

### తెరుచుకున్న అంగన్‌డీ కేంద్రాలు.. సరుకుల పంపిణీ షురూ

**న్యాల్‌కల్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** గత కొన్ని రోజులుగా న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడి ఉద్యోగులు చేస్తున్న సమ్మెతో చిన్నారులు, గర్భిణీ, బాలింతలకు పాలు, గుడ్ల సరఫరా నిలిచిపోయింది. సరుకుల పంపిణి నిలిచిపోవడంతో జిల్లా కలెక్టర్ స్పందించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్న ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని ఆయా గ్రామాల్లోని అంగన్‌వాడి కేంద్రాలను తెరిచి సరుకులు పంపిణి చేశారు. డబ్లుడిఆండ్ సిబ్బు అధికారిణి ఆదేశాల మేరకు సూపర్‌వైజర్ అనిత, ఎంపిఓ సురేష్‌లు పంచాయితీ కార్యదర్శులతో కలిసి చిన్నారులకు, మహిళలకు సరుకులను అందచేశారు.



సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

## మిషన్ భగీరథ నీటి సరఫరాపై రభస

**ఝరాసంగం, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ఇంటింటికి సరఫరా చేస్తున్న మిషన్ భగీరథ నీరు మండలంలోని జీర్లపల్లి గ్రామంలో పాటు పలు గ్రామాలకు నీరు సరఫరా కావడం లేదన కో-ఆప్షన్ సభ్యులు ఎక్బాల్ జానీ విచారం వ్యక్తం చేశారు. బుధవారం ఎంపిపి అధ్యక్షులు దేవదాస్ ఆధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎక్బాల్ జానీ మంచినీటి సమస్యలను సభ దృష్టికి తెచ్చారు. పలు గ్రామాల్లో విద్యుత్ స్థంభాలు, వైర్లు నేలకు తాకేలా వంగిపోయాయని, ప్రమాదాన్ని అధికారులు వెంటనే పరిష్కరించాలని సభ్యులు డిమాండ్ చేశారు. కుప్పానగర్, పొట్టిపల్లి, మాచ్‌నూర్, బర్దీపూర్, ఈదుపల్లి తదితర గ్రామాల్లో అడవిపందుల, కొండముచ్చుల, కుక్కల బెడ అధికంగా ఉందని రైతులు, ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారని సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. అంగన్‌వాడి ఉద్యోగులు సమ్మెలో ఉన్నందున కలెక్టర్ ఆదేశాల మేరకు చిన్నారులకు, గర్భిణీ స్త్రీలకు పాలను, గుడ్లను సరఫరా చేసే బాధ్యతలను గ్రామ పంచాయితీ కార్యదర్శులకు అప్పగించినట్లు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సునీత తెలిపారు. ఆర్ఎండి నిధుల కింద మండల కేంద్రంలో రెండు కిలో మీటర్ల దూరం ఫోర్‌లైన్ రోడడ్డును త్వరలోనే నిర్మించనున్నట్లు ఆర్అండ్‌బి అధికారి సంధ్య తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడి సుజాత, ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు విజేందర్‌రెడ్డి, శంకర్ పాటిల్, సంగీత, రాజు, శంకరమ్మ పాల్గొన్నారు.

### ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని జాతీయ రహదారిపై ఎమ్మార్పీఎస్ ధర్నా



జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**జహీరాబాద్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఎమ్మార్పీఎస్ నాయకులు జాతీయ రహదారిపై రాస్తా రోకో నిర్వహించారు. జహీరాబాద్ నియోజకవర్గంలో కొనసాగుతున్న సమ్మె బుధవారంతో 7వ రోజుకు చేరుకుంది. జహీరాబాద్ ఎంజెఎఫ్ ఆధ్వర్యంలో నవీన్‌కుమార్, నర్సింలు, రత్నం, శ్రీనివాస్, రాజు, రాజేందర్‌లు దీక్షలో కూర్చున్నారు. దీక్షా పరులను ముదిరాజ్, జమీర్, అల్లావుద్దీన్, అబ్దుల్లాలు ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ అధికార ప్రతినిధి బొర్ర భిక్షపతి మాదిగ మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లులను పెట్టకుంటే బిజెపి ప్రభుత్వానికి తగు గుణపాఠం చెప్పడం తథ్యమని హెచ్చరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎంఆర్‌పిఎస్ జిల్లా కన్వీనర్ అబ్రహం మాదిగ, కన్వీనర్ జైరాజ్, సుకుమార్ మధు, ముర్గల్, జానీ, హేమనంద్, సన్నీ, పరమేష్, మహిపాల్, ప్రశాంత్, చిన్న, రాజు, సుందర్, శ్యామ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిజెపిలను ఎవరూ నమ్మరు

### బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు



మాట్లాడుతున్న జింకల పర్వతాలు

**చేర్యాల, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** కాంగ్రెస్, బీజేపి పార్టీలకు ఎన్నికలు రాగానే ప్రజలు, పథకాలు గుర్తుకొస్తాయని, ఆ పార్టీలను ప్రజలు నమ్మరని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్ అన్నారు. బుధవారం మండల కేం ద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పర్వతాలు పాల్గొని మాట్లాడుతూ గతంలో కొన్ని ఏండ్లుగ పరిపాలన చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపె ట్టిన పతకాలు ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. ఇవ్వాల ఎన్నికలు సమీపిస్తున్నా యనే ప్రజలను మభ్యపెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ కొత్త పథకాలతో ముందుకొస్తుం దన్నారు. మొన్న కాంగ్రెస్ పార్టీ తుక్కుగూడాలో ప్రవేశపెట్టిన పథకాలు ప్రస్తుతం అధికారంలో ఉన్న రాష్ట్రాలో ఎందుకు ప్రవేశపెట్టలేదన్నారు. ప్రజలకు మంచి చేయా లని ఉంటే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి ఎందుకు సహకరించడంలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రతి పక్షాలు ఓర్వలేక పోతున్నాయని, ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన మూడవ సారి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, కేసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ఏ రాష్ట్రంలో లేవని ప్రజలు తప్పకుండా బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించుకుంటారని అన్నారు. ఆయనతో అప్పాల కనకయ్య, బాలయ్య, కనకయ్య, రాజు, వెంకటేశం, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల డివిజన్ సాధన కోసం పోరాడుతాం

### విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కరెడ్ల రఘుపతి రెడ్డి

**చేర్యాల, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించేంతవరకు పోరాడుతామని విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కరెడ్ల రఘుపతిరెడ్డి అన్నారు. బుధవారం జేఏసి ఆధ్వర్యంలో చేస్తున్న దీక్షలు 10వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో చేర్యాల ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు కూర్చోగా జేఏసి కో చైర్మన్ పూర్మ ఆగంరెడ్డి వారికి కండువాలు వేసి దీక్షలను ప్రారంభించారు. విశ్రాంత ఉద్యోగులు వారి సంఘం తరుపున జేఏసి నాయకులకు రూ.5116 అందించారు. అనంతరం విశ్రాంత ఉద్యోగులు మాట్లాడుతూ చేర్యాల ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చడం కోసం జేఏసి నిర్వహిస్తున్న ఉద్యమాలకు అండగా నిలబడి ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తామని తెలిపారు. దీక్షలో భూషణమైన రాజమల్లయ్య, మంద మల్లారెడ్డి, పోలోజు వెంకటాద్రి, టీవి నారాయణ, గుజ్జుల చంద్రమౌళి, బండ సాయిలు, ఎనమల్ల సుదర్శన్, రాపెల్లి సుదర్శన్, జంగని పద్మ, నాగిళ్ళ వెంకటరెడ్డి, పిల్లి చంద్రయ్య, కవ్వం నారాయణరెడ్డి, పోలోజు ఆచారి, గొట్టం కృష్ణారెడ్డి, అల్లం కనకయ్య, కవ్వం వెంకటరెడ్డి, తౌట రామాంజనేయులు, నార్ల లక్ష్మణ్, బింగి యాదగిరి తదితరులు కూర్చున్నారు. సంఘీభావం తెలిపిన నాయకులు ఆముదాల మల్లారెడ్డి, అందె అశోక్, రాళ్ళబండి నాగరాజు, మల్లేశం, బిజ్జరాము, చంద శ్రీకాంత్, పోతుగంటి ప్రసాద్, గూడ రాజిరెడ్డి, బొమ్మగాని అంజయ్య, బండారి సిద్దయ్య, నర్ర కేశవులు, బండి సుదర్శన్ తదితరులు పాల్గొనా న్నరు.



పులిమామిడి సమక్షంలో బిజెపి చేరుతున్న కొల్కూర్ యువకులు

## బిజెపిలో చేరిన కొల్కూర్ యువకులు

**సదాశివపేట, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** మండలంలోని కొల్కూర్ గ్రామానికి చెందిన యువకులు బుధవారం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మ్యాతరి అంబదాస్ ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర నాయకులు, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుల పులిమామిడి రాజు సమక్షంలో చేరారు. పార్టీలో చేరిన యువతకు పులిమామిడి రాజు పార్టీ ఖండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ అభ్యున్నతికి ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని రాజు యువతకు సూచించారు. కార్యక్రమంలో పార్టీ ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కోవూరి విజయ్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, మండల కార్యదర్శి నామ హరీష్, నాయకులు చాకలి నాగరాజు, నాయకులు, బూత్ అధ్యక్షులు మంగలి రామేష్, పడకంటి శివకుమార్, యూత్ ఉపాధ్యక్షులు కళ్యాలి కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజును సన్మానించిన యువసేన నాయకులు



రాజును సన్మానిస్తున్న బజరంగ్ దళ్ యువసేన నాయకులు

**సదాశివపేట, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** మండలంలోని పొట్‌పల్లి గ్రామానికి చెందిన బజరంగ్ దళ్ యువసే నాయకులు బుధవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుల పులిమామిడి రాజును మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. పులిమామిడి రాజు నివాసానికి చేరుకున్న యువసేన నాయకులు రాజును శాలువాతో సత్కరించి తమ మద్దతును ప్రకటించారు. యువసేన నాయకులు పాల్గొన్నారు.

### పెన్షన్ పత్రాలను అందజేసిన పులిమామిడి రాజు

**సదాశివపేట, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో పెరిగిన ఆసరా పింఛన్ పత్రాలను లబ్దిదారులకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుల పులిమామిడి రాజు అందచేశారు. వార్డులోని దౌల్తాబాద్ బుచ్చందర్, గంటా సువర్ణ, దోమల రుక్కమ్మ, ఖలీల్, ధర్మపురి పద్మ, బైపాష మహమ్మద్, ఇస్మాయిల్, ఎండి కిరునిస్స, మాదాస్ సుభాష్, నీలికృష్ణ, పోలా వెంకటమ్మ, బీపాషాలకు రాజు పెరిగిన పెన్షన్ పత్రాలను అందచేశారు. లబ్దిదారులు, పిఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

### గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడిని సన్మానించిన సర్పంచ్



గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడిని సన్మానిస్తున్న వెంకటాపూర్ సర్పంచ్

**సదాశివపేట, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** గౌడ సంఘం జిల్లా అధ్యక్షులుగా నియమితులైన పెద్ద నరసింహగౌడ్‌ను మండలంలోని వెంకటాపూర్ సర్పంచ్ మాలమణి బుధవారం మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలవా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. గౌడ సంఘం నాయకులు, బిఆర్ఎస్ నరేష్‌గౌడ్ ఉన్నారు.

## ఇంద్రకరణ్‌లో అక్రమ నీటి దందా



అక్రమంగా నీటిని సరఫరా చేస్తున్న లారీని అడ్డుకున్న ప్రజలు

**కంది, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** మండలంలోని ఇంద్రకరణ్ గ్రామంలో అక్రమ నీటి సరఫరా దందా మూడు లారీలు ఆరు బిందెలు చందంగా యాదేశ్చగా కొనసాగుతోంది. గ్రామంలో అక్రమం నీటి దందా కొనసాగుతున్నా అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుండటం పట్ల గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామం నుంచి అక్రమంగా తరలుతున్న నీటి ట్యాంకర్‌ను గ్రామస్థులు అడ్డుకుని అధికారులకు సమాచారం అందించారు. భారీ వాహనాలు రోడ్లపై తిరిగాడు తుండటంతో రహదారి గుంతల మయంగా మారుతోందని విచారం వ్యక్తం చేస్తున్నారు. రెవిన్యూ, భూగర్భ శాఖ అధికారులు స్పందిచి అక్రమ నీటి వ్యాపారులపై కొరడా రుళిపించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## విఘ్నేశ్వరుడిని దర్శించుకున్న బిజెపి నాయకులు



గణేశుడిని దర్శించుకుంటున్న జైపాల్‌రెడ్డి

**న్యాల్‌కల్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మండలంలోని అమీరాబాద్ గ్రామంలో బజరంగ్‌దళ్ యూత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో కొలువుదీరిన లంబోదరుడిని బుధవారం భారతీయ జనతా పార్టీ నాయకులు దర్శించుకున్నారు. గ్రామంలో ప్రతిష్టించిన లంబోదరుడిని మాజీ డిసిసిబి చైర్మన్, బిజెపి రాష్ట్ర నాయకులు యం జైపాల్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంచదర్ రాజనర్సింహా, మాజీ జడ్పీటిసి సభ్యులు శివాజీపాటిల్, న్యాల్‌కల్ సొసైటీ మాజీ చైర్మన్ పి మోహన్‌రెడ్డి, నాయకులు అఫ్సర్ దిల్‌దార్, శ్రీనివాస్‌గౌడ్, సుధీర్ బండారి, జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వీరారెడ్డి, రాచన్న తదితరులు పాల్గొని అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా నాయకులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకదంతుడిని దర్శించుకున్న జైపాల్‌రెడ్డి, రాంచదర్ రాజనర్సింహాలను ఉత్సవ కమిటి నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.

### బాలికలకు సాధికారతమే లక్ష్యం

తెలుగు రాష్ట్రాల్లో 2040 నాటికి రెండు మిలియన్ల మంది బాలికలకు సాధికారత కల్పించడమే బిల్డింగ్ బ్లాక్స్‌గ్రూప్ లక్ష్యమని చైర్మన్ మల్లికార్జునరెడ్డి తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో బంగారుతల్లి కార్యక్రమం ద్వారా లక్షన్నరమంది బాలికల జీవితాలను మార్చడంలో తన వంతు సహకారం అందించినందుకు గర్వంగా ఉందన్నారు. బం జారాహిల్స్‌ల ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మా ట్లాడుతూ తమకు లక్షమంది వినియోగదారులు ఉన్నారని వెల్లడించారు.